కథాగాన ప్రకాశిక

(శివ పేజీ తరువాయి)

భక్తుడు సత్యముగా భోగి అతని యానందమున కంతరాయము లేదు. సామాన్యుడు రోగి. ఇతడు తనకోర్కె తీరక దుఃఖమనుభవించును. భక్తుడు శూరుడు; అతడు విఘ్నములను తృణీకరింపగలడు. భక్తుడు భూతదయా పరుడు. భక్తుడు నిర్భయుడు. భక్తుడు మనీషి. అసామాన్య ప్రాభవమగు భగవత్సన్నిధానమున నుండగలడు. ఇతరులు చూడనిది చూడగలడు. అతడనుభవించునది శాంతి. అతడునడిచినది బాట. అతడు పాడినది పాట.

పవిత్రజీవనులైన పరాదర్శ ప్రాయులైన భక్తులు తమకు తత్త్వ రూపమైన తత్త్వమును పరమ ప్రభువుల యందు చూడగలరు. కనుకవారు మానవసేవ మాధవ సేవగా నెలుపగలరు.

భూతేషు భూతేషు విచింత్య ధీరాః
ప్రేత్యాస్మాల్లోకాదమృతాభవంతి"

అన్ని ప్రాణులయందును పరమాత్మను భావించి పోంది ఈలోకమునుండి పోయి మరణము లేనివారగుదురు. అనగా మనుజ బాంధవులకు జన్మకర్మలు లేవన్న భావము".

భక్తితత్త్వము సగుణ బ్రహ్మ మస్తోత్రము చేయుటయను ముఖ్యసాధనముగా పురాణములును ఆమ్నాయములు యందు కర్మకాండయును చెప్పుచున్నవి. ప్రహ్లాదముఖ్యులు అనుభవము నందు వేదాంతుల నిర్విషయ నిష్ఠ ఎటువంటిదో సగుణ పరమేశ్వర దర్శనము స్మరణగా నానంద నిష్ఠ అటువంటిదే.

భక్తి జ్ఞానము

ధర్మార్థకామమోక్షములలో మోక్షము పరమమైనది ధర్మార్థకామములు ఒకదాని కొకటి సంబంధము కలవి. పురుషార్థ సాధనములును అగును. మోక్షమునుబట్టి అన్నింటి విడిచుటనే అనుభవించు అనుభవమే కాని మఱొక దానితో సంబంధము కలది కాదు. కాని మోక్షము సర్వగమ్యము॥ ధర్మార్థ కామములు ముముక్షువుల యెడ మోక్ష సాధనములై వారు ముక్తులగుదురు. అనగా ముక్తస్థితిలో వారికి ధర్మార్థ కామములుండక పోవచ్చును. ఉన్నను వాటియందు మమత్వము లేక లోకసంగ్రహార్థముగ వారి జీవితము జరుగుచుండును. కనుకనే ముక్తిగల ప్రాధాన్యము ధర్మార్థ కామములకు లేదు. అందువలన అది పరమ పురుషార్థము. అంతకన్న పొందతగినది లేదు.

యజ్ఞములు యందు జరుగు దేవతా ప్రీతి కరములగు హవిర్ద్రవ్యాదికములు భక్తి సిద్ధాంతమునకు మూలములు. పురాణములు భక్తిని, ఉపనిషత్పతిపాదిత జ్ఞానమును ఈ రెండింటిని ప్రబోధించినవి. భక్తిగూర్చి శంకర భగవత్పాదులు

భుక్తిదూపాన శీంధానం భక్తిరిత్యభిధీయతే"

మనస్సు మ ఆత్మతో యోగింపచేయుటయే భక్తి యనబడునని నిర్వచించిరి ఇది మనోలయమునకు ప్రయత్న విశేషము। మనస్సు ఆత్మయందు లయించుటచే ఆత్మయేయుండి అన్యములేదు కనుక అదియె ముక్తి। భజ్ ధాతువునకు పొందుట అర్థమున్నది కనుక క్తిన్ ప్రత్యయము చేరి నామవాచకమై భక్తి యనగా చేరిక అనునర్థ మేర్పడినది ఈ యర్థమున కనుకూలము ఆత్మ యందు మనస్సుయొక్క చేరిక భక్తి యన బడునని భగవత్పాదుల నిర్వచనము। చెరిన విమ్మట ఆత్మ కేవల ముక్తస్థితియే కనుక చేరుటకు ముందు చేయు ప్రయత్నము భక్తి యనియు అది మోక్షమునకు ముఖ్య సాధనమనియు కూడ నిర్వచించిరి।

మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ" అని

బాదరమహర్షి సిద్ధాంతమున పరమేశ్వరునియందు పరమకర్మఫలసమర్పణము చేయుటయు నిరంతరానురాగము కలిగి యుండుటయే భక్తి యొక్క స్వరూపము పరమేశ్వరుని మరచుటయే దుఃఖము పారాశర్యుడు యథా శాస్త్రముగ భగవంతుని అర్చించుటయు, గర్భమహర్షి పరమేశ్వర కథాశ్రవణము చేయుటయు భక్తియని పల్కినట్లు నారద భగవానుడు పలుకుచున్నాడు। ఇంతకును ప్రాపంచిక చంచలసుఖ దుఃఖ హేతువులగు కర్మములను వలాభినం దియును విడిచి నిరభిమానియై శాశ్వత నిరతిశయానందమును భవించుటకు పరమేశ్వరోపాసన మనబడు భక్తి ముఖ్యసాధనమునట ఎవ్వరును వాదనరు।

"జ్ఞానాదేవతు కైవల్యం, బాహ్యాః పంథాయతాయ నిర్వృతే"

జ్ఞానమువల్లనే ముక్తియనియు ముక్తి పదప్రాప్తికిమఱి యొకమార్గము లేదనియు ఈ మొదలగు శ్రుతులచే జ్ఞానమే ముఖ్య సాధనముగా నెంచిరి। ఇట్టిరెండు జ్ఞానమునందధికారి విరాగి మాత్రమే యగుటచే జ్ఞానము సర్వజన సులభము కాదు। కైవల్యము విషయము కాదుకదా! విరాగము పొందినపిమ్మట ధ్యేయ విషయము లేకయుండుట ఊరు విడిచి నిర్జన ప్రదేశమును చేరుటవంటిది। చేయతగినదో పొందతగినదో తెలియబడకున్నచో నిరతిశయ విరాగము స్తంభ నిష్ఠవంటిదే యగునని భక్తి సిద్ధాంతము।

"బ్రహ్మాణో నిర్వేదమాయాత్ శాంతో దాంత ఉపరత స్తితిక్షుః శ్రద్ధావిత్తో భూత్వాత్మన్యేవ ఆత్మానం పశ్యేత్"

వేదనిధుడైనవాడు విరాగమును పొందును। అంతర్బాహ్యేంద్రియ నిగ్రహము విషయములకు దూరముగ నుండుట, శీతోష్ణసుఖ దుఃఖాది ద్వంద్వములను సహించుట, గురు శాస్త్ర దైవ వాక్యములను కలిగియుండుట ఇటి గుణములు కలిగినవాడు తనయందే తనను చూచుకొనును। అనగా అహంప్రత్యయ గోచర తత్త్వమును తనలోనన్నే తెలియును।

ఇట్టను శ్రుతివాక్యమువలన పైన చెప్పబడిన శాంతదాంతాది గుణములు మొదలగున వన్నియు కలిగినవాడే జ్ఞాన మార్గమునందు అర్హత కలవాడగునని తెలియుచున్నది। ఇక భక్తి సిద్ధాంతమెటు ముక్తి సాధనము కాగలదు అన్నచో

రాజాధిరాజ గుహ్యేన స్వరాజ్య సామ్రాజ్యేశ" అత్మ సామ్రాజ్యమున యందు అఖిలామంగల రాజు రాజసూయ యాగము చేయవలయును అనునట్టి శ్రుతి సాధకుడు రాజయినపుడు సాధ్యము ముక్తియగునపుడు సాధనము రాజసూయ యాగమని చెప్పినది। ఇట్లే ఎవరేమి చేయుటకు అర్హులో చెప్పవలసిన పటున అర్థత ననుసరించి స్మృతులు కూడ భక్తిని సాధనముగా చెప్పినవి। జ్ఞానమునకన్న భక్తి సర్వమఖ సాధనమని చెప్పబడుట జ్ఞాన మార్గమునందు అల్పత్వమును భావించ నక్కరలేదు। శ్రేయస్సు వర్ణాశ్రమ సాధ్యముగా బోధించుటయే పరమేశ్వర ప్రోక్తములైన వేదములయొక్కయు అర్థ ప్రోక్తములైన స్మృతుల యొక్కయు అభిప్రాయము।

శ్రవణము

శ్రేయోదాయకమగు భక్తి కథా శ్రవణమువలన కలుగును। కథాగానము చేయునపుడును వినునపుడును నైమిత్తిక కర్మలనబడు గురుదర్శన ప్రమ్యుద్గానాదులను ఆచరింపక పోయినను దోషము లేదు।

రాజాధిరాజ గుహ్యేన స్వరాజ్య సామ్రాజ్యేశ" అత్మ సామ్రాజ్యమున యందు అఖిలామంగల రాజు రాజసూయ యాగము చేయవలయును అనునట్టి శ్రుతి సాధకుడు రాజయినపుడు సాధ్యము ముక్తియగునపుడుసాధనము రాజసూయ యాగమని చెప్పినది। ఇట్లే ఎవరేమి చేయుటకు అర్హులో చెప్పవలసిన పటున అర్థత ననుసరించిస్మృతులు కూడ భక్తిని సాధనముగా చెప్పినవి। జ్ఞానమునకన్న భక్తి సర్వమఖ సాధనమని చెప్పబడుట జ్ఞాన మార్గమునందు అల్పత్వమును భావించ నక్కరలేదు। శ్రేయస్సు వర్ణాశ్రమ సాధ్యముగా బోధించుటయే పరమేశ్వర ప్రోక్తములైన వేదముల య

అంతర్జాతీయ కార్మిక సంస్థ సహకార కృషి

అంతర్జాతీయ కార్మికసంస్థ మానవ సంక్షేమ సాధనపట్ల శ్రద్ధ వహించడమేగాక కార్మికులు భౌతిక, నైతిక మానసిక పురోభివృద్ధికి ఒక ప్రణాళికను కూడ రూపొందించనున్నది. శాంతి, సహకారాలమధ్య పరస్పామికవ్యవస్థ నంతటినీ కట్టిస్తుందని సంఘటితపరచడానికి యీ కృషి విశేషంగా తోడ్పడుతుందని హిల్ పెగోర్డ్ తన "అంతర్జాతీయ కార్మికసంస్థ" అనే గ్రంథం తుది పలుకులో పేర్కొన్నారు. ఆ గ్రంథం 1928లో ప్రచురించారు. అనాటి ఆయన తోస్వం యీనాడు అక్షరాలా నిజమైంది.

అంతర్జాతీయ కార్మికసంస్థ సహకార మాత్రం ప్రాతిపదికగా నలకొల్పడం జరిగింది. ఆసంస్థ పాదించిన విజయాలన్నింటికీ సహకార సిద్ధాంతమే కీలకం.

ఈ సంస్థ తొలి ప్రపంచ యుద్ధానంతరం ఆవిర్భవించింది. ప్రపంచ కార్మికుల స్థితిగతులను మెరుగుపరిచే జాతీయ

కలిగివుంది. యునైటెడు నేషను పార్లమెంటరీ నిధి నిర్వహణ సంస్థగా కూడ పనిచేస్తున్నది. దీనికి తోడు ఈసంస్థ బడ్జెటులోని ధనంతో నిర్వహించబడే సాంకేతిక సహకార పథకం క్రింద జరుగుతున్న కృషి ఈ సంస్థ శాలూకు చట్ట నిర్మాణ కృషిలో సమంగా వున్నది. ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికి సంబంధించిన జాతీయ ప్రణాళికలకనుగుణంగా ఈ సంస్థ సహాయ సహకారాలనందచేస్తున్నది.

దారిద్ర్య నిర్మూలన కృషి

దారిద్ర్య నిర్మూలన కృషిలో ఈ సంస్థపాత్ర చెప్పుకొనదగినంతగా కన్పించక పోయినా, ఈ సంస్థ రూపొందించిన చట్టాలూ, నిర్వహించే సాంకేతిక సహకార కార్యక్రమాలూ, కార్యక్రమాలూ పథకాలూ, దారిద్ర్యాన్ని నిర్మూలించడానికీ, భద్రతను కల్పించడానికీ, వివిధ ప్రభుత్వాలకూ ప్రజలకూ, సహాయపడడానికి ఉద్దేశించబడినవే. ఫిడాక్రియాలో జరిగిన ఈ సంస్థ 26వ వార్షికసమావేశాలలో దారిద్ర్యం ఎక్కడవున్నా, అది అక్కడి ప్రజలకేగాక మొత్తం ప్రపంచానికి ప్రమాదకరమైన దన్న మాట

అంతర్జాతీయ సమాచార కేంద్రం

అంతర్జాతీయ కార్మిక సంస్థ కార్యాలయం, ఆర్థిక, సాంఘిక, కార్మిక విషయాల సమాచార కేంద్రంగా పనిచేయాలని ప్రపంచ కార్మిక సంస నిబంధనావళిని రూపొందించిన మహనీయులు కోరి వ్రాశాడేశారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ యిప్పటికి 40 వత్సరాలుగా సాగిస్తున్న కృషి అద్భుతమైనది. జనీవాలోని ఈ సంస్థ ప్రధాన కార్యాలయం గ్రంథాలయం, పత్రాలయంవిలక్షణమైన విశిష్టమైన విజ్ఞాన కేంద్రాలుగా పరిఢవిల్లుతున్నాయి ప్రభుత్వోద్యోగులు, యజమానులు కార్మికోద్యమ నాయకులు, ఉద్యోగులూ విధానాలను నిర్ణయించేవారూ పరిశోధకులు, తమకు సందేహం వచ్చినా తీర్చుకోగలమన్న దృఢ విశ్వాసంతో, ఆసంస్థ సహాయంకోరుతున్నారు. కార్మిక వ్యవహారాలకు సంబంధించిన ఆర్థిక, సాంఘిక, న్యాయశాస్త్ర అంశాలను గురించి తెలుసుకోడానికి ఈ కార్యాలయానికి ఏటేటా అనేకలేఖలు వస్తాయి.

ఇతర అంతర్జాతీయ సంస్థలతో సహకారం

యునైటెడు నేషన్సు శాలూకు అంతర్జాతీయ సంస్థలతోనూ, యితర అంతర్జాతీయ సంస్థలతోనూ సహకరించడం ప్రపంచ కార్మిక సంస్థ కార్యకలాపాలలో ఒకటి. సాంకేతిక సహకార రంగంలో ఈ సంస్థ నిర్వహిస్తున్న కృషి లోగడే వివరించడం జరిగింది తుకెచ్చార్ పెరూ లోలో వియాలోని ఆఫ్రికా ప్రజలను జాతీయజీవనవిధానాలలో విలీనంచయ్యడానికియునైటెడు నేషన్సు ప్రపంచ వైజ్ఞానిక సంస్థ, ప్రపంచారోగ్య సంస్థ, ప్రపంచ వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆయాదేశాల ప్రభుత్వాలతో సహకరించి కృషి చేస్తున్నాయి.

మానవ జాతినంతనూ ఏక కుటుంబంగా తీర్చిదిద్దడమేయునైటెడు నేషన్సు శాలూకు అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తున్న కృషి. ఆ కృషిలో భాగంగా యజమానులు, కార్మికుల మధ్య సామరస్యాన్ని పాదించడంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ పాటుపడుతున్నది జీవన ప్రమాణాల పెంపుదలవల్లనే యీ లక్ష్యం సిద్ధించగలదని ఈ సంస్థ విశ్వాసం.

అంతర్జాతీయ సహకార సంవత్సరం జరపాలని సూచించిన మన జవహర్ లాల్ నెహ్రూ, పారిశ్రామిక రంగంలో సహకారపాధనకు విశేషంగా కృషి చేశారు. 1957లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా ప్రాంతీయ మహాసభలో ఆయన మాట్లాడుతూ, ద్వేషం పగ సంపర్కాలకతీతమైన సహకార దృక్పథాన్ని మనం అలవరచుకోడం అత్యవసరం. ఇకముందు పరిశ్రమలను కూడ సహకార సంస్థలుగా తీర్చిదిద్దకపోతే సంఘర్షణలు శాశ్వతంగా వుంటాయి కాబట్టి మనం ఆశించినంతగా అభ్యుదయాన్ని సాధించజాలం అన్నారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ కూడ అదే దృక్పథంతో పాఘిక న్యాయంఅన్న జ్యోతిని చేత ధరించి అంతర్జాతీయ సహకార సాధనకు నూతన మార్గాలను అన్వేషిస్తున్నది. ముఖ్యంగా అంతర్జాతీయ సహకార సంవత్సరంలో ఆర్థిక సాంఘిక రంగాలలో తాను నిర్వహించవలసి ప్రముఖ పాత్రను గుర్తించగలదు.



హైపూలలోని ఒక పరిశోధన ప్రాజెక్టుగాను న్యూజిలాండ్, అమెరికా దేశాలనుండి తెప్పించిన గొర్రెలు, పొట్టేళ్లు.

కాశ్మీరు సమస్య ప్రపంచ ప్రజల సమస్య

కాశ్మీరు అటు రష్యాకూ, ఇటు కమ్యూనిస్టు చైనాకూ చెరువలో వున్నందున, యుద్ధ తంత్రం దృష్ట్యా దానికి ఎంతో ప్రాముఖ్యమున్నదనీ వైదిక కూటముల సభ్యులు ఆ సమస్యను దృష్టితో చెపరికిస్తారని నైజీరియాలోని లాగోస్ నుంచి వెలువడే "వెస్ట్ ఆఫ్రికన్ పైలట్" పత్రిక "కాశ్మీరు సమస్య పూర్వజన్మీన సమస్య" అన్న శీర్షికతో ప్రచురించిన వ్యాసంలో పేర్కొన్నది. ఆ వ్యాసంలో యింకా యిలావుంది

"అయితే అంతకంటె ఆత్యధిక ప్రాముఖ్యంగల జటిల సమస్య లెన్నో వున్నాయి. మానవజాతి మనుగడ, మానవ నాగరికత మనుగడ, ఆధునిక ప్రపంచం తిరిగి భిన్నాభిన్నమై ఆటవిక నాగరిక పాలుకాకుండా రక్షించడం లాంటి గడ్డు సమస్యలనేకం వున్నాయి

భిన్నభిన్న మతాలు, భాషలు, సంస్కృతం మేలు కలయిక ఫలితంగా ఆవిర్భవించిన భారత యూనియను, సమైక్యతతో వ్యవహరించడం ప్రపంచ దేశాలన్నింటలో మానవ విలువ మనుగడకు అతిముఖ్యం.

వేర్పాటు ధోరణులను ప్రోత్సహించి ఈ బలమత్కార్యాన్ని అస్తవ్యస్తం చేయడానికి ప్రయత్నిస్తే, భారతదేశమేగాక యింకా అనేకదేశాలు కూడ భిన్నాభిన్నం కాక తప్పదు. అంటే ప్రపంచంలోని అనేకదేశాలు భిన్నాభిన్నం కావడం, అనేకజాతులూ అంతర్యుద్ధాలు ప్రజ్వలించడం: మత దురహంకారం, జాత్యహంకారం పెచ్చు పెరగడమన్న మాట.

ఇతర దేశాలు

భారత దేశం ఈ విధానాన్ని ఎన్నడూ అనుసరించజాలదు ఎందుకంటే ఆ తత్వం తలకెత్తితే, దేశ విచ్ఛిన్నం తప్పదు. అట్టి ప్రమాదానికి గురి అయ్యే దేశాలు యింకా అనేకం వున్నాయి,

కెనడా ఈ సిద్ధాంతాన్ని అనుసరిస్తే కెనడా రెండుగా చీలిక తప్పదు. చిన్న దేశాలైన బెల్జియం, స్విట్జర్లాండు ఈదారి తొక్కితే, ముక్కలు ముక్కలై ఇరుగుపొరుగు దేశాలతో విలీనం అయిపోయే ప్రమాదం వుంది

నైజీరియా, ఇథోలాండ్, హాసాలాండ్, యోరుబాలాండులున్న మూడుముక్కలు కాక తప్పదు. లెబనాన్ మనుగడ మాయమై అవుతుంది. బలమతాలుగల కీన్యాగాని టాంగనీకాగాని రష్యా శకానికి గురికాక తప్పవు

బ్రిటిష్ గయానాకు పట్టిన దుర్గతిని చూచి అందరూ గుణపాఠం నేర్చుకోవాలి. ప్రపంచంలోని ఏ ఒక్క దేశానికి పరిపూర్ణత అనేది వుండదు.

బ్రిటనులో సమత్వం కొంతవరకూ కన్పించినా, అనేక జాతుల వారున్నారు. ఆంగ్లేయులు, స్కాచిపాడు, ఐర్లెండు వారూ, చారిత్రికంగా భిన్నమైన జాతులకు చెందినవారు. వారందరూ ఆంగ్ల భాషనే మాట్లాడవచు. ఒకే ఆచారాలను పాటించవచ్చు దుస్తులు ఆహార విధానాలలో తేడావుండక పోవచ్చు.

ఇదేమాత్రం అమెరికాకు కూడ వర్తిస్తుంది. ఆంగ్లోశాక్సన్ కుటుంబ వామాలు పోలెండు ప్రజల కుటుంబ వామాలుగల వారు అమెరికాలో వున్నారు. వారందరూకూడ యించుమించుగా ఒకేవిధమైన ఆహారాలను పాటిస్తారు. ఒకేరకం ఆహారం తింటారు, ఒకేరకం దుస్తులు ధరిస్తారుకూడ.

పై అంశాలదృష్ట్యా గ్రేటు బ్రిటన్ గాని, అమెరికాగాని, జాతి, మత, భాషా సంబంధమైన వేర్పాటుతత్వాన్ని అనుసరించజాలదు. వివిధ మతాలవారూ, వివిధ భాషలవారూ, వివిధ వర్గాలవారూ వేర్వేరు దుస్తులు ధరించేవారూ, భిన్నమైన ఆహార అలవాట్లుగలవారూ కలిసిమెలిసి జీవించకపోతే, మానవ జాతి మనుగడకే ముప్పు తప్పదు. ఆటవికుల మనస్తత్వం తిరిగి ప్రజ్వలిస్తే, బహుజాతుల ప్రజలు గల నైజీరియా, భారత దేశం అమెరికా, బ్రాజిల్, స్విట్జర్లాండు, బెల్జియం కెనడా భిన్నాభిన్నంకాక తప్పదు

అభివృద్ధి చెందుతున్న బ్రిటిషు గయానా, కన్యా టాంగనీకా దేశాలు యుద్ధరంగాలుగా మారిపోక తప్పదు. అందుకే కాశ్మీరు సమస్య అతికీలకమైన సమస్య. మానవ విలువలను గౌరవిస్తూ మానవాభ్యుదయానికి కృషిచేస్తున్న నాగరిక ప్రపంచం మనుగడకు కాశ్మీరు సమస్య కీలకమైనది.

జాతి మత కుల విచక్షణ లేకుండా ప్రజలందరూకలిసిమెలిసి జీవించగలగాలి. ఇది ప్రకృతి సిద్ధాంతం మానవ మాత్రుడుదాన్ని మార్చజాలడు రుజాండా. బురుండీలలో జాతి విభేదాల ఫలితంగా జరుగుతున్న హింసాకాండ; ఐరోపాలో పూర్వం జరిగిన మతయుద్ధాలూ, భారత దేశ విభజనకు దారితీసిన మతకలహాలూ ఈ యేర్పాటుపోకడలకు మచుతునకలు

జాతి సమతుల్యం చేయాలన్నా వేరుతో యీరాజ్ జాతినిర్మూలనకు జరుగుతున్న హింసాకాండను చూడండి మానవుల సంకుచిత దృక్పథాన్ని విడనాడనంత కాలం ఈ దురర్థర పరిస్థితులు తప్పవు.

విశ్వమూ దాని నిర్మాణ రహస్యాలు

గత ఏప్రిల్ నెలలో జార్జియన్ రిపబ్లిక్ ముఖ్యనగరమైన తీబ్లిసిలో గురుత్వాకర్షణ శక్తిని గురించి జరిగిన రెండవ మహాసభకు సోవియట్ దేశంలోని వివిధ నగరాలనుంచీ ఇతర పోషలస్టు దేశాలనుంచి 150మందికి పైగా శాస్త్రజ్ఞులు హాజరయ్యారు.

తీబ్లిసిలో జరిగిన మహాసభకు మరొక ప్రాముఖ్యత కూడా ఉంది. ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి ఈ సంవత్సరంతో 60ఏళ్ళుఅవుతుంది. ప్రకృతి రహస్యాలను తెలుసుకోడంలో అనేక కొత్తభావాలకూ, ధోరణులకూ, పద్ధతులకూ ఆ సిద్ధాంతం దోహదమిచ్చింది

ఇటీవలి కాలంలో గురుత్వాకర్షణ శక్తికి సంబంధించిన సమస్యలపట్ల శాస్త్రజ్ఞులకు శ్రద్ధ ఎక్కువ అవుతోంది. దానికి రెండు కారణాలున్నాయి. అందులో మొదటిది: ప్రాథమిక రేణువులనుగురించిన ఆధునిక క్వాంటమ్ సిద్ధాంతం, విద్యుత్ అయస్కాంతతరంగ సిద్ధాంతం చిక్కులలో పడటం. సిద్ధాంత రీత్యా వచ్చిన నిర్ణయాలకు ప్రయోగాల ఫలితాలకూ సరిపోవడంలేదు, ఈ సమస్య శాస్త్రజ్ఞులను పరేశానుకలవర పరుస్తోంది.

ప్రాథమిక రేణువులను గురించిన నేటి క్వాంటమ్ సిద్ధాంతం గురుత్వాకర్షణ శక్తిని లెక్కలోకి తీసుకొనక పోవడమే బహుశా ఆ చిక్కులకు కారణంకావచ్చు. గురుత్వాకర్షణ శక్తివల్ల కలిగే ప్రభావాలను లెక్కలోకి తీసుకుంటే ఆ చిక్కులు తొలగిపోవచ్చునని ప్రాథమిక రేణువులపై ఒక స్థిరమైన సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయడానికి

(మిగతా 8 వ పేజీలో)

మాస్కోలో విద్యార్థి నాటకశాల

మాస్కోలోని లూనాచార్స్కీ నాటక కళాసంస్థ విద్యార్థులకు ఒక ప్రత్యేక నాటకశాలవుంది చాలామంది సోవియట్ నటీనటులు అందులోనే తర్ఫీదు పొందుతారు. మాస్కోలోవున్న నాటక రంగస్థలాలన్నింటిలోకి అది చిన్నదే అయినప్పటికీ అక్కడ ప్రదర్శింపబడే నాటకాల శాలూకు పోస్టర్లు చాలా పెద్దవిగా వుంటాయి. కరపత్ర ప్రచారంకూడా పెద్ద ఎత్తున జరుగుతుంది.

ఆ సమాజానికి ప్రత్యేకఅభిమానులు కొందరున్నారు. ఏ నాటకం ప్రదర్శించినా హాలు పూర్తిగా నిండిపోతుంది.

శాస్త్రీ గొల్డోని రచించిన వినోదకరమైన పరారి అనే నాటకం డ్రెస్ రిహార్సల్సుకు నేను వెళ్లాను. ఆ సంస్థలోని 4వ సంవత్సరం విద్యార్థులు ఆ నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు. అదే సంస్థకు చెందిన తెలివిన్ స్టూడియోలో అది ప్రదర్శింపబడుతోంది.

మీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి గొల్డోనీరచనను ఎందుకుఎంచుకున్నారు అని ఆ స్టూడియోను నిర్వహిస్తున్న ఆచార్య మెరియాఓర్లోవాను అడిగాను.

చక్కని పరీక్ష

అలాంటి నాటకం మా విద్యార్థులకు ఒక చక్కని పరీక్ష కాగలదు.

అందులో ధనిక వర్తకుని పాత్రను ధరించే వానిలోడ్డిని తెలివిలోనే తిమకోండి అతడి పాటకాలకు రావడానికి ముందు ట్రాక్టరు డ్రైవరుగా పనిచేశాడు.

అతడు నిర్వహించే ఆపాత్రకు ప్రత్యేక నటనా విధానము కావాలి. మాటల తీరు వేరుగా వుండాలి. అంతేగాక అందమైనవాడూ యువకుడూ అయినవానిలో నిర్వహించే ఆ పాత్ర వయస్సు మళ్లిన వాని పాత్ర. చూడడానికికూడా ఆకర్షణీయంగా వుండదు.

"ఇది నటించడం చాలాకష్టం నటకుడుగా తన సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఒక అవకాశంకలిగిస్తుంది"అన్నారామె

పేరొందిన నటకులలాగా గాకుండా అక్కడి విద్యార్థులకు "మీ అంతట మీరే చేయండి" అనేది ఒక నినాదం. మేకప్

అలెంగ్డాడర్ తారాచాన్కిన్

మన్ ఉంటాడు, కాని విద్యార్థులు స్వయంగానే మేకప్ చేసుకోడానికి ఇష్టపడతారు. ఆ విధంగా తమకు అనుభవం వస్తుందని వారి అభిప్రాయం.

తరచు రంగస్థల అలంకరణమూడా విద్యార్థులే చేసుకుంటారు. తమ నాటకాలకు ఎలాంటి సంగీతం ఉండాలో వారే నిర్ణయించుకుంటారు.

ఆ స్టూడియోకు ప్రత్యేకంగాకొందరు డిజైనర్లు, వడ్రంగులు, ఎలక్ట్రీషియన్లు ఉన్నారు. అయినా ఆ పనులన్నీ విద్యార్థులే స్వయంగా చేసుకుంటారు.

"నాకా సైన్యానికి కమాండరు అవడానికి ముందు కొంతకాలం నౌకా సైన్యంలో పనిచేయడంలాంటిదే అది" అని ఆ నాటకంలో ముఖ్య పాత్రధారి కిశార్డో వేషాన్ని ధరించే బోరిస్ క్లిత్సేవిస్కీ అన్నారు.

ఈ శిక్షణా రంగస్థలం నెలకొల్పబడి ఏడు సంవత్సరాలే అయింది. ఇప్పటికి ఆ రంగస్థలంమీద 8 వందలకు పైగా ప్రదర్శనలు ఇవ్వబడ్డాయి. సంవత్సరానికి 15 మొదలు 27 ప్రదర్శనాల వరకూ ఇవ్వబడతాయి.

ఈ సంఖ్య ఇంత ఎక్కువగా వుండటానికి కారణం. ఆ సంస్థ శాలూకు ఇతర స్టూడియోలవారు కూడా తమ డిప్లమా పరీక్షలకిచ్చే ప్రదర్శనలు ఈ రంగస్థలం మీదనే జరుగుతాయి.

గత నాటకాల డిజనులో హోటల్ అస్టోరియా బంగారపు శాళంచెవి పిల్లల నాటకం 5వ సంవత్సరం విద్యార్థుల గేయినాటిక, పైన చెప్పిన వినోదకరమైన పరారి అనే నాటకాలు ప్రదర్శింపబడ్డాయి.

దేశంలోని ఇతర ప్రాంతాలనుంచి కొత్త నటీనటులకోసం వెతుకుతూ ఫిలిం నిర్మాతలూ, డైరెక్టర్లూ మాస్కో వచ్చినప్పుడు ఈ సంస్థను తప్పకుండా సందర్శిస్తారు.

సాగర కన్య

(5 వ పేజీ తరువాయి)

నికి శక్తి. అవకాశం రెండూకూన్నాయి

"ఛ.... తండ్రిలాంటి వారు బాబుగారూ. మీకు మేలు జరుగదు. అడకూతురుని అన్యాయం చేయకు!.

పార్వతిని తన వైశాఖిక హస్తాల్లో బిగించేపాడు. విదిలింపులు నిష్ఫలమే అయినై.

పార్వతి గిలగిల లాడింది. తన బాధు కొన్నది. రక్షి విదిలించివిడిపించుకోడానికి ప్రయత్నించింది కాకమల్ హోత్రా ఆజాను బాహువు కబంధహస్తాలు పార్వతిని వశం చేసుకున్నాయ్

పార్వతి ఓపిక లేక ఏడ్చింపలేకమల్ హోత్రాకు లొంగకతప్పలేదు. పార్వతి అవిశ్రాంతమైన ఘడియవరకూ అనుభూతిత మందర నుములేమ, మల్ హోత్రా మొరటుగా అఘోరించి కర్కశంగా కాలరాపాడు

మరువాడు వెళ్లూ వెంకన్నను పిలిచి నీ కూతురుమంచి పనిగత్తెరా, పది రూపాయలు ను అని యినామకూడ యిచ్చాడు

'మారాజులు. ఏదో కుర్రది. తెలియకుండగానే చచ్చింది. బాబూ! యింతకాడ్నించీ నేనే పెంచాను. తల్లి బతికుంటే యింకంత యిదిగా ఉండేదో. నా బిడ్డలాగా పెంచాను.

వెంకన్నకు తెలియదు, తన కూతురు మానం విలువ, ప్రాణం విలువ పది రూపాయలని.

* * *

మళ్నాడు పేపర్లోపడది. 'సాగర్ గెస్ట్‌హౌస్‌లో పనిచేసే వెంకన్న కూతురు పార్వతి కట్టమీదినుండి చెరువులోపడి చనిపోయింది'ని.

మల్ హోత్రాకు ఆ వార్త ఏమీ కదల్పలేదు. పాపాన హృదయం

ఈ దెబ్బకు పార్వతిదే. తన్నుకుంటూ పార్వతి క్షోభపడిన ఆత్మ యీ పరిసరాల్లోనే తిరుగుతుంది.

నిండు ప్రాణాలు తీయడంలో మల్ హోత్రా సిద్ధహస్తుడు అని బాగా అర్థమైంది వాకు తమచేసిన పని ఒక నిండు ప్రాణాన్ని బలిగొంటుందని అతను వూహించి వుండడు. తనుచెలగాటంగా తిమకున్న తమణం పార్వతికి మృత్యుఘడియ అనితనుకోలేదు మల్ హోత్రా యిలాంటివి యిదివరకు ఎన్ని జరుగలేదు గనుక, యిది క్రొత్తఏమీ కాదు యిలా పార్వతిలా ఎవ్వరూ ఆత్మహత్య చేసికోలేదు.

అంతే కథ అని కళ్లు మూసుకున్నాడు లాల్, ఆ రాత్రల్లా మాకు నిద్రలేదు. శాస్త్రరం మధ్య మధ్య వులిక్కి పడ్డానే వున్నాడు.

మాజీవు తిరిగి బయలుదేరింది. గుల్ గర్ అవరణలోని వూరోటులో ప్రకృతి క్రొత్త అందాన్ని సంతరించుకొన్నది. అంతా మౌనంగా వున్నాం. ఏదో అనిర్వచనీయమైన అనుభూతి, దీర్ఘమైన ఆలోచనకు లోబడిపోయి

రహీమ్ మామూలుగా, అలవాటు నొప్పున బండిని జోరుగా తోలుతున్నాడు. త్రిపురంలో లాల్ స్నేహితుడొకడు తిరిగిబయలు దేరింది మాజీప్ లాల్ స్నేహితుడు ఆరోజు వుండి పొమ్మన్నాడు. లాల్ మళ్ళీ వస్తామనీ, యిప్పుడు వీలుకాదనీ చెప్పాడు.

జీప్ తిరిగి తనవేగాన్ని పుంజుకుంది. నవనవల్లాబాద్ జంగిల్ ఒక రోజులో మల్ హోత్రా స్వైరవిహారం నల్పిన ప్రదేశం. ఒకానొక చరిత్ర పుటలో హంతకులు, దాకూలు, క్రూర విద్యాసం చేసిన చోటు.

వున్నట్టుండి సాంబుఅన్నాడు హఠాత్తుగా. 'మల్ హోత్రా ఎవరో నేపెప్తాలాల్ పాబ్!' అని లాల్ ఆశ్చర్యపోయాడు. మొహం విప్పారింది పాంబును అపి మా వైపు తిరిగి మీరు చెప్పండి చూద్దాం కెన్ ఎనీ వన్ ఆఫ్ యూ గెస్.....డియర్ ఫ్రెండ్స్!! అన్నాడు,

అంతా నోరుతెరిచాం పెన్ ప్రెజెంట్ చేస్తాను!! తన పార్కర్ తీసి పట్టుకున్నాడు ఓల్డ్ జేబీ.

"మీ త్రిపురం ఓల్డ్ ఫ్రెండ్!"పాంబు అరిచినంత పనిచేసాడు....పెన్ పోతుంటే మోనవి భయంతో. అద్భుతం!

"లాల్ ఆశ్చర్యపడిపోయి పాంబును కుదిరించేసి, "నిజం! పరిగ్గా ఊహించావు!" అన్నాడు.

డ్రైవర్ తో సహా అందరమూ నిశ్శబ్దంగా [illegible]

అఖిల భారత క్రీడల మండలి

దేశంలో క్రీడలు, అటల ప్రమాణాలను పెంపొందించడానికి అఖిల భారత క్రీడల మండలి శాయశక్తులా కృషిచేస్తున్నది జాతీయ క్రీడల సమాఖ్యలూ, రాష్ట్ర క్రీడల మండళ్ళకు సమూనా నిబంధనావళులను సూచించి, వాటికి తడవ తడవకూ అవసరమైన సలహాలను యిస్తూ, తద్వారా క్రీడల రంగంలో నాయకత్వాన్ని సమకూరడానికి అఖిల భారత క్రీడల మండలి ప్రయత్నం చేస్తున్నది ఈ సంస్థ సమకూర్చిన నాయకత్వం ఫలితంగా అనేక క్రీడల సంస్థల్లో వ్యవస్థా సంబంధంగా మెరుగవడం జరిగింది ఈవాడు అనేక క్రీడలసంస్థలు సమోరు చేయబడ్డాయి. ఆ సంస్థల కార్యకర్తలు పక్క సమయంలో అనేక పదవులను నిర్వహించే పద్ధతికి స్వస్తి చెప్పారు. జాతీయ క్రీడల సమాఖ్యలను సమోరు చేసుకోవల్సిందిగానూ, ఆ సంస్థల కార్యకర్తలు పక్క శాఖలలో యితర సంస్థలతో పదవులు నిర్వహించకుండా చూడవల్సిందిగానూ అఖిలభారత మండలి అధ్యక్షులు పాటియాలా మహారాజా, ఆ సంస్థల అధ్యక్షులను కోరారు.

జాతీయక్రీడల శిక్షణసంస్థ

అన్ని రకాల క్రీడలూ అటలలో శిక్షణ యివ్వగల ఉన్నతస్థాయి అధ్యాపకులను తయారుచేయడానికి 1961లో పాటియాలాలో జాతీయక్రీడల శిక్షణ సంస్థను భారతప్రభుత్వం నెలకొల్పింది.

భారతీయ నిపుణులేగాక, విదేశీ నిపుణులు కూడా ఈ సంస్థలో శిక్షణ యిస్తున్నారు. మూడేళ్ల గడువుగలఆడ్ హాక్, రెగ్యులర్ కోర్సులను ఈ సంస్థ నిర్వహిస్తున్నది. రాజకుమారి క్రీడల శిక్షణ పథకానికి బదులు ఈసంస్థజాతీయ క్రీడా శిక్షకుల తరఫీదుపథకాన్నిఅమలు పరుస్తున్నది. రాష్ట్రాలలోనూ యూనియను ప్రాంతాలలోనూ, అధ్యాపకులకూ,విద్యార్థులకూ, క్రీడల పట్లఆసక్తి కల్పించి వారికి శిక్షణ యివ్వడం యీ పథకం యొక్క లక్ష్యం ఇందు కనుగుణంగా ప్రాంతీయ క్రీడలమండల్లను నెలకొల్పడానికి ఈ సంస్థ ఒక పథకం తయారు చేసింది ప్రతి రాష్ట్ర క్రీడల మండలి కనీసం ఒక క్రీడల శిక్షణా కేంద్రాన్ని నిర్వహించాలి.

అర్జున బహుమతులు

అఖిలభారత క్రీడలమండలి సలహా పై భారత ప్రభుత్వం 1961 అర్జున బహుమతుల పథకాన్ని ప్రవేశపెట్టింది. వళ్లేటా వివిధ క్రీడలలో అసమాన ప్రావీణ్యాన్ని ప్రదర్శించిన క్రీడాకారులకి, బహుమతిని యిస్తారు. బహుమతి ప్రదానం రాష్ట్రపతిచే జరుగుతుంది.

క్రీడాకారుల సమావేశాలు

క్రీడాకారులు, క్రీడలయందాసక్తిగల వారిని ఒక చోట చేర్చి క్రీడల పర్యంతోముఖాభివృద్ధి కృషిని గురించి చర్చించేందుకు భారత ప్రభుత్వం 1962 మార్చిలోనూ, తిరిగి 1964 మార్చిలోనూ అఖిలభారత క్రీడాకారుల మహాసభలను నిర్వహించింది. క్రీడల అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడానికి ఈ సమావేశాలు ప్రభుత్వానికి విశేషంగా తోడ్పడ్డాయి.

విద్యాసంస్థలకు ఉటసలాలు

అటస్థలాలు సమకూర్చడానికి క్రీడా పరికరాలను కొనుక్కోడానికి విద్యాసంస్థలకు కేంద్ర సహాయంచేస్తూ, ద్వితీయ ప్రణాళికాకాలంలో ఖర్చర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. విద్యాసంస్థలకు యిందు నిమిత్తం ధనం సంపాదన చేయడానికి కేంద్రం రాష్ట్రప్రభుత్వాలకూ, యూనియన్ ప్రాంతాలకూ నిధులను కేటాయించింది తృతీయ ప్రణాళికాకాలంలో ఈ పథకం నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పగించారు.

అఖిలభారత క్రీడలమండలి సలహాలు సూచనలపై, బాల్గవ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి క్రీడల అభివృద్ధి పథకం తయారు చేశారు.

యూనివర్సిటీ - ఎ ఎస్ ఐ. సౌజన్యంతో

వాడేసిన నీళ్లనుంచి మంచినీళ్ల తయారి

అంతరిక్షంలో సుదీర్ఘప్రయాణాలు చేసేటప్పుడుమురికి నీళ్ళనుంచిమంచి నీళ్ళు తయారు చేయగల సులభపద్ధతిని అమెరికన్ శాస్త్రవేత్తలు కనిపెట్టి తయారుచేస్తున్నారు. అంతరిక్ష ప్రయాణాలలో కాపలసినంతగా మంచి నీటిని కొనిపోవటం అసాధ్యం. అందు చేత, చౌకగా సులభంగా మంచినీళ్ళను తయారుచేసుకొనే పద్ధతి చాలా అవసరం.

ఉపద్రవతిలో ఉన్న మాత్రమేమిటంటే, ఒకసారి ఉపయోగించేసిన నీటినే (అంటే స్నానాదులకువినియోగించినినీటినే)మళ్లా మంచినీళ్ళుగా తయారు చేసుకోడానికి వాటిలో ఉన్న మలినాన్ని తీసివేయడం.

కాలిఫోర్నియాలోని న్యూపోర్టు బీచ్‌లో ఉన్న డగనీ ఆస్ట్రోనవర్ లేబొరేటరీ శాలూకు ఎంజోర్ కెమిస్ట్రీవిభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ హారి బెర్టర్ ఈ పద్ధతిలో పరిశోధనలు చేస్తున్నారు.

మలిన పదార్థాల మంచి నీళ్ళను వేరుచేసే ఎంజోర్ డయాలిసిస్ అనే పద్ధతిని ఆధారంగా చేసుకొని ఆయనప్రయత్నాలు చేస్తూ, అందుకు ఉపిరి పీల్చుకోలాగ అతి పల్చగా ఉండే మెంబ్రేనులను విద్యుచ్ఛక్తిని వినియోగిస్తున్నారు. డీమినరలైజేషన్ యూనిట్ అనే పాదపంతో కూడా అయన పరిశోధనలు చేస్తున్నారు. ఈ పాదపం నీళ్ళలో ఉండే ఖనిజాలు, లవణాలు మొదలైన మలినాలను తీసివేస్తుంది. అంతరిక్ష వాహనాలలోనూ, అంతరిక్ష ప్రయోగశాలల్లోనూ కొనిపోవడానికి వీలయేటంత చిన్నదిది.

ఎలాంటి ప్రాంతాలలో అధికంగా పెట్రోలు గనులున్న చోట మంచినీళ్ల కోసం ఎంజోర్ డయాలిసిస్ పద్ధతిని గత పదిహేను సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు ఎడుకంటేదూరప్రాంతాల మంచి ఒకచెలమీద మంచినీళ్ల పంచుల్ని (తోలుబొమ్మలు) మోసుకు రావడానికి చాలా ఖరు వుతూంటుంది. అన్నారు డాక్టర్ బెర్టర్.

మురికి నీళ్ల మంచి మంచి నీళ్లను తయారు చేసే ఇతర పద్ధతులు కొన్ని ఉన్నాయి అని డిస్టిలేషన్, ఫ్రీజింగ్ అల్ ట్రాఫిల్ కేపిటీ, మొదలైనవి. కాటి కంటే ఎంజోర్ డయాలిసిస్ పద్ధతిలో చాలా ప్రయోజనాలున్నాయిఅన్నింటికంటె ముఖ్య ప్రయోజనమేమిటంటే, మిగతా పాదపాలకంటే ఇది స్వల్ప కాలంలో ఎక్కువ మంచినీటిని ఉత్పత్తి చేస్తుంది. దాని కి మంచినీళ్లు అవి రావటం కూడా తక్కువ.

ఎంజోర్ డయాలిసిస్ పద్ధతిలో ఉపయోగించే మెంబ్రేన్‌లు అంగుళంలో 16/1000 మొదలు 80/1000 వరకు సన్నగా ఉంటాయి. ఈ పాదపం స్టోరేజి బ్యాటరీలాగా కనిపిస్తుంది.

ఆపిసు చేలిలంత ఉండే ఎంజోర్ డయాలిసిస్ పాదపం రోజు కొకటికి 25000 గ్యాలనుల మంచినీళ్ళు తయారు చేస్తుందనీ. ఇది ఉత్తమమైనదని డాక్టర్ బెర్టర్ అన్నారు.

మంచినీళ్లు తగినంతగా దొరకని వూళ్లకు, పరిశ్రమలకు ఈ పద్ధతి చాలా ఉత్తమమైనదనీ చదకడని డాక్టర్ బెర్టర్ చెప్పారు

అరిజోనాలోని ఫీనిక్సనగర వాసులకు సప్లయి అయే మంచినీళ్లు ఈ విధంగానే తయారు చేయబడుతున్నాయి. అక్కడి యంత్రం రోజు ఒకటికి